



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 02-09-2023 సంపుటి : 05 సంచిక : 01 పేజీలు : 8 వెల : రూ 3-00

# భూమి లేని పేదలకు అండగా ఉంటాం..

## కౌలురైతుకు వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమంలో సీఎం జగన్మో





గుంటూరు: దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు కూడా తోడుగా నిలబడే ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు.భూమి లేని పేదలకు సైతం తమ ప్రభుత్వం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారాయన. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా తొలి విడుత నిధుల జమ కార్యక్రమం జరిగింది."దేవుడి దయతో ఇవాళ రెండు మంచి కార్యక్రమాలకు ఇక్కడి నుంచి శ్రీకారం చుడుతున్నాం. అందులో మొదటిది కౌలు రైతులకు సంబంధించి.. వారితో పాటు దేవాదయ శాఖ భూములు కౌలు చేసుకుంటున్న రైతులకు కూడా 2023-24 తొలివిడత పెట్టుబడి సాయం రూ.7,500 అందిస్తున్నాం. రెండో మంచి కార్యక్రమం.. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీగా ఆ సీజన్‌లో జరిగిన నష్టాన్ని.. ఆ సీజన్ ముగిసేలోపే పరిహారం రైతన్నల చేతులో పెడుతున్నాం.దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు కూడా తోడుగా నిలబడే ప్రభుత్వం బహుశా ఎక్కడా లేదేమో. ఏ వ్యవసాయ భూమి లేని నా ఎస్సీ, ఎస్టీ, బీసీలు.. ప్రతీ వాళ్లకు నా అని సంభోదిస్తూ అందరికీ అండగా నిలబడుతున్న ప్రభుత్వం ఇది. అందులో భాగంగానే ఈరోజు కౌలు రైతులుగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రైతులకు అండగా నిలబడుతున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా అరణ్యభూములు సైతం సాగు చేసుకునే గిరిజనులకు తోడుగా ఉండే కార్యక్రమం ఇది" అని సీఎం జగన్ మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్‌లో.. 1,46,324 మంది కౌలు రైతులకు రూ.109.74 కోట్లు జమ చేస్తున్నాం. దేశంలోనే తొలిసారిగా కౌలు రైతులతో పాటు దేవదాయ, అటవీ భూములను సాగు చేస్తున్న వాస్తవ సాగుదారులకు కూడా వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తోంది. పంట హక్కు సాగు పత్రాలు పొందిన వారిలో అర్హులైన.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారులు, అలాగే.. దేవదాయ భూములను సాగు చేస్తున్న రైతులకు సాయం పంపిణీ చేస్తోంది. 2023-24 సీజన్‌కు సంబంధించి తొలి విడత పెట్టుబడి సాయం ఇది అని తెలియజేశారాయన.ఇప్పటివరకు..50 నెలల కాలంలో 5,38,227 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన కౌలుదారులు, 3,99,321 మంది అటవీ భూమి సాగుదారులకు (ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు) మొత్తం రూ.1,122.85 కోట్ల పెట్టుబడి సాయం అందించింది(నేటి సాయంతో కలిపి). ఇక మొత్తంగా వైఎస్సార్ రైతు భరోసా ద్వారా అందరికీ కలిపి ఇప్పటి వరకు పథకం ద్వారా 52.57 లక్షల రైతు కుటుంబాలకు రూ.31,005.04 కోట్ల మేర పెట్టుబడి సాయాన్ని నేరుగా వాళ్ల ఖాతాల్లో జమ చేయగలిగామని అందించామని సీఎం జగన్ తెలిపారు.సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే.. రాష్ట్రంలో అర హెక్టారులోపు ఉన్న రైతులు దాదాపు 60 శాతం ఉన్నారు. ఒక హెక్టారు దాకా దీన్ని తీసుకుపోతే 60 శాతా కాస్తా 70 శాతం పైచిలుకు దాకా పోతోంది. రూ.13,500 పెట్టుబడి సాయంగా ఇస్తున్నాం. ఈ సొమ్ము 60 శాతం మంది రైతులు అందరికీ 80 శాతం పంటలకు 80 శాతం పెట్టుబడి సాయంగా అందుతోంది. దీని వల్ల వాళ్లు బయట అప్పులు చేసుకోవాల్సిన అవసరం రాదు. కరెక్టుగా మేలో రూ.7,500, అక్టోబర్‌లో రూ.4 వేలు, సంక్రాంతికి రూ.2 వేలు ఇస్తున్నాం. పంట వేసే టయానికి, కోసేటప్పుడు వాళ్ల చేతిలో డబ్బులు పడే సరికి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి నష్టపోకుండా వ్యవసాయం చేయగలిగే పరిస్థితి వచ్చింది. వైఎస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ అనే ఒక్క కార్యక్రమం ద్వారా రూ.13,500 అన్నది హెక్టారులోపు ఉన్న 70 శాతం మంది రైతులకు ఎంతో మేలు చేస్తోంది. ఇన్‌పుట్‌సబ్సిడీకి సంబంధించి మొన్న వర్షాల వల్ల గోదావరి, భారీ వరదలు వచ్చాయి. ఈ సీజన్ ముగిసేలోగానే 4,879 హెక్టార్లలో రకరకాల పంటలు ఆగస్టులోపు నష్టపోయిన 11,373 మంది రైతులకు ఇన్‌పుట్‌సబ్సిడీగా ఈరోజు రూ.11 కోట్లు వాళ్ల చేతిలో కరెక్టుగా సమయానికి పెట్టడం జరుగుతోంది. ఈ గొప్ప కార్యక్రమం ద్వారా రూ.1,977 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా ఇస్తూ రైతు నష్టపోకుండా చేయి పట్టుకొని నడిపించే కార్యక్రమం చేశాం. దాంతోపాటు ఇప్పటికే 38 కోట్లు ఫ్లడ్ రిలీఫ్‌లో భాగంగా వాళ్లందరికీ సాయం చేశాం. వరదల వల్ల నష్టపోయిన రైతన్నలకు నారుమడులు, నాట్లు వేసిన పొలాల రైతులందరికీ వెనువెంటనే వారిని ఆదుకుంటున్నాం. పంటలు వేసుకొనేందకు 80 శాతం రాయితీతో వరి విత్తనాలు ఆర్బీకేల ద్వారా ఇప్పటికే సరఫరా చేసి తోడుగా నిలబడగలిగాం. రైతుల పక్షపాత ప్రభుత్వంగా ఈ 50 నెలల కాలంలోనే ఎలాంటి విప్లవాత్మక మార్పులు మన రాష్ట్రంలో చూడగలిగాం అని గమనిస్తే.. కళ్ల ఎదుటనే కనిపించే కొన్ని విషయాలు మీ అందరికీ అర్థమయ్యేట్లుగా చెప్పదల చుకున్నా .ఇంతకుముందు ఎప్పుడూ జరగని విధంగా ప్రతి గ్రామంలోనూ ఆర్బీకే వ్యవస్థ మన కళ్లెదుటే కనిపిస్తోంది. గ్రామ స్థాయిలో సచివాలయం, పక్కనే 10,778 ఆర్బీకేలు ఏర్పాటయ్యాయి. అక్కడే అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్ ఉంటారు. సహాయ సహకారాలు అందిస్తూ, చేయి పట్టుకొని నడిపిస్తున్నారు.

# జమిలి ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు

## మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ

## ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ఆమోదించే అవకాశం



న్యూఢిల్లీ,సెప్టెంబర్ : జమిలి ఎన్నికలకు అడుగులు పడుతున్నాయి. ఒకే దేశం..ఒకే ఎన్నిక అంటూ ఎన్నో ఏళ్లుగా బీజేపీ ఈ నినాదం వినిపిస్తోంది. జమిలీ ఎన్నికల నిర్వహణపై కసరత్తులు చేస్తోంది. సాధ్యాసాధ్యాలపై చాలా చర్చలు జరిపిన తరవాత చివరకు ఓ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ప్రత్యేకంగా ఓ ప్యానెల్‌ని ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 18నుంచి22 వరకూ ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు పిలుపునిచ్చిన కేంద్రం...జమిలి ఎన్నికలపై చర్చించేందుకు సిద్ధమవుతోంది. కోవింద్ నేతృత్వంలోని ఈ కమిటీలో రిటైర్డ్ జడ్జ్‌లు, మాజీ కేబినెట్ సెక్రటరీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తితో పాటు రిటైర్డ్ ఎలక్షన్ కమిషనర్, నిపుణులు ఉంటారు. ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. దీంతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్, యునిఫామ్ సివిల్ కోడ్ బిల్‌నీ ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. అయితే...అధికారికంగా ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన రాలేదు. ఇప్పటి వరకూ అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతున్నాయి. సాధారణంగా రాష్టాల్లో ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతాయి. ఒకవేళ ఈ ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్ పాస్ అయితే..రాష్ట్రాలకు, లోక్‌సభ నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. ఈ బిల్ పాస్ అవ్వాలంటే కచ్చితంగా రాజ్యాంగ సవరణ తప్పనిసరి. లోక్‌సభ సభ్యుల్లో 67శాతం మంది, రాజ్యసభ సభ్యుల్లో 67 శాతం మందితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలో 50శాతం మంది సభ్యులు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ, శాసన సభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ విధానం ఆచరణ సాధ్యమేనా? దీనిని అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యలేమిటి? వంటి అంశాలను అధ్యయనం చేసేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ దేశంలోని రాజకీయ పార్టీలతోనూ, రాష్ట్రాలతోనూ విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతుంది.అయితే లోక్ సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు, వెనుకగా 13 రాష్ట్రాల శాసన సభల ఎన్నికలు జరగవలసి ఉంటుంది. కేంద్రం తీరుతో ఈ రాష్ట్రాల ఎన్నికలపై ప్రభావం పడుతుంది.

# హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ

దిల్లీ: ఆర్-5 జోన్‌పై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టవద్దంటూ ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.హైకోర్టు ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.ధర్మాసనం స్పందిస్తూ.. ఆర్-5 జోన్ వ్యవహారానికి, రాజధాని అంశానికి సంబంధం ఉందా? అని ప్రశ్నించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ సంఘ్వీ వాదనలు విపించారు. "కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం కోసమే ప్రభుత్వం ఆ ప్రాజెక్టు చేపట్టింది. పట్టాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది. దీనిపై హైకోర్టు స్టే ఇచ్చింది" అని కోర్టుకు వివరించారు.ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ.. "జస్టిస్ జోసెఫ్ ఉత్తర్వుల తర్వాతే హైకోర్టు విచారణ జరిపింది. విచారించాల్సిన అంశాలు చాలా ఉన్నందున తదుపరి విచారణ చేపడతాం" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు.



# సింగపూర్‌లో సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణకు ఘన సన్మానం

సింగపూర్ : తెలుగు వారంతా ఐక్యమత్యంగా ఉంటే తెలుగుని సింగపూర్ ప్రభుత్వం కూడా గుర్తిస్తది. తెలుగు సమాజం ఎన్నో సంవత్సరాల నుంచి కోరుకుంటున్న విధంగా తెలుగు భాషను సింగపూర్ ప్రభుత్వ పాఠశాలలో బోధించడం సుల భతరం అవుతుందని సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ఆ ప్రక్రియలో తమ సహాయ సహకారాలు కూడా ఎప్పుడూ ఉంటాయని హామీనిచ్చారు.



# లోక్‌సభ ఎన్నికల్లో కలిసే పోటీ.. 'ఇండియా' కూటమి తీర్మానం

ముంబయి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార ఎన్డీయేను ఢీకొట్టేందుకు ఏర్పాటైన 'ఇండియా'కూటమి మూడో సమావేశం ముంబయిలో రెండో రోజు కొనసాగుతోంది.28 పార్టీలకు చెందిన అగ్రనేతలు హాజరైన ఈ కీలక భేటీలో వచ్చే ఎన్నికల నాటికి ఉమ్మడి పోరుకు చేయాల్సిన సన్నద్ధతపై సమాలోచనలు జరుపుతున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కలిసే పోటీ చేయాలని కూటమిలోని పార్టీలు తీర్మానం చేశాయి. ఇందులో భాగంగా 14 మందితో సమ న్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కూటమికి సంబంధించి అత్యున్నత నిర్ణయాలు తీసుకొనే కమిటీగా ఇది వ్యవహరించనుంది.రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సాధ్యమైనంత వరకు కలిసి పోటీ చేయాలని 'ఇండియా' కూటమిలోని పార్టీలు తీర్మానిం చాయి. వివిధ రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటు ప్రక్రియ తక్షణమే ప్రారంభించనున్నట్టు ఈ మేరకు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి. సహకార స్ఫూర్తితో త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్టు ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలోని ప్రజా సమస్యలపై వివిధ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. అలాగే, వివిధ భాషల్లో "జుడేగా భారత్, జీతేగా ఇండియా" అనే థీమ్‌తో ప్రచార వ్యూహాలను సమన్వయం చేసుకొని పనిచేయనున్నట్టు పేర్కొంది. సెప్టెంబర్ 30 నాటికి సీట్ల సర్దుబాటు చేసే అంశాన్ని పూర్తి చేసేలా పనిచేయనున్నట్టు సమాచారం.'ఇండియా' కూటమి సమన్వయ కమిటీలో కాంగ్రెస్ నుంచి కేసీ వేణుగోపాల్, ఎన్సీపీ నేత శరద్ పవార్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆర్జేడీ నుంచి తేజస్వీ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ నుంచి అభిషేక్ బెనర్జీ, శివసేన నుంచి సంజయ్ రౌత్



# సంపాదకీయం

శనివారం 02-09-2023

## ముందస్తు అడుగులేనా

డిసెంబర్ లో లోక్ సభకూ ఎన్నికలు జరిగే అవకాశం ఉందంటూ.. విస్తృతంగా జరుగుతున్న ప్రచారానికి బలం ఇచ్చేలా వరుసగా ఒక దాని తర్వాత ఒకటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకూ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరుగుతాయని కేంద్రం తాజాగా ప్రకటించింది. ఇటీవలే వర్షాకాల సమావేశాలు ముగిశాయి. విపక్షాలు అవిశ్వాస తీర్మానం పెడితే .. చర్చ కూడా జరిగింది. ఇప్పుడు మళ్లీ హఠాత్తుగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం చర్చనీయాంశమవుతోంది. డిసెంబర్ లో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. మళ్లీ ఏప్రిల్ లో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిషా రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇలా వరుసగా ఎన్నికలు జరుగుతూండటంతో ప్రజాధనం వృధా అవుతోందని.. మొత్తం తొమ్మిది రాష్ట్రాలతో పాటు పార్లమెంట్ ఎన్నికలు కూడా ఒకే సారి నిర్వహించాలన్న ఆలోచనకు కేంద్రం వస్తోందని చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేయడానికే పార్లమెంట్ సెషన్ నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. ఎన్నికల సంఘం ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కూడా ఏర్పాట్లు పూర్తి చేసింది. పలు రాష్ట్రాల్లో తుది ఓటర్ల జాబితాను ఫైనల్ చేయడానికి ప్రయత్నిస్తోంది. కర్నాటక ఎన్నికల ఫలితంతోనే బీజేపీ పర్ స్పెక్టివ్ మారిపోయిందా . ఆ ఎన్నికల ఫలితం వెలువడడానికి ముందు వరకూ హ్యాట్రిక్ విజయంపై ఉన్న ధీమా బీజేపీలో ఇప్పుడు పూర్తిగా అడుగంటిందా? అంటూ పరిశీలకులు ఔననే విశ్లేషిస్తున్నారు. తమ విశ్లేషణలను అలంబనగా ఆ పార్టీ ఇటీవలి కాలంలో తీసుకుంటున్న నిర్ణయాలను ఎత్తి చూపుతున్నారు. ఎవరో తరుముకు వస్తున్నారన్నట్లుగా వరుసగా ప్రజాకర్షక కార్యక్రమాలను ప్రకటించేస్తున్నారు. ఇంత కాలం ధరల మోత గురించి పన్నెత్తి మాట్లాడని మోడీ ఇప్పుడు వరుసగా సామాన్యుడికి ఊరట కలిగేలా ధరల తగ్గింపుపై పడ్డారు. ముందుగా మధ్యతరగతికి గుదిబండగా మారిన గృహావసరాలకు వినియోగించే గ్యాస్ బండ ధరను రెండు వందల రూపాయల వరకూ తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. తదుపరి ఆయన పెట్రో ధరలను తగ్గించనున్నారని చెబుతున్నారు. కేంద్రం హఠాత్తుగా ఇలా తాయిలాలు ప్రకటించడం వెనుక భారీ వ్యూహం ఉందంటున్నారు. ఆ వ్యూహమే ముందస్తు సార్వత్రిక ఎన్నికలు అంటున్నారు. ఎటూ ఈ ఏడాది చివరిలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అలాగే వచ్చే ఏడాది ప్రథమార్థంలో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది. సార్వత్రిక ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా వంటి కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకూ ఎన్నికలు జరగాల్సి ఉంది. దేశంలోని ప్రధాన పార్టీలన్నీ వచ్చే సార్వత్రిక ఎన్నికలకు లిట్మస్ టెస్ట్ గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించి ఉన్నాయి. ఈ ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించి సార్వత్రిక ఎన్నికలకు బలంగా, ఘనంగా సమాయత్తం కావాలన్న ఆలోచనలో ఉన్నాయి. అదే సమయంలో విపక్షాల ఐక్యతా యత్నాలు కూడా సవ్య దిశలో సాగుతున్నాయి. బీజేపీలో ఓటమి భయం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. అందుకే ముందస్తు సార్వత్రిక ఎన్నికల గురించి ఆలోచిస్తున్నది. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్లుగా ఇటు అసెంబ్లీ ఎన్నికలు, అటు సార్వత్రిక ఎన్నికలూ ఒకే సారి జరిపిస్తే.. మొత్తం ఎన్నికలను జాతీయ అంశాలు ప్రభావితం చేస్తాయనీ, తద్వారా జాతీయ అంశాలు, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలూ మరుగున పడతాయని మోడీ భావిస్తున్నట్లుగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పనిలో పనిగా గత తొమ్మిదేళ్లుగా కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రతిపాదిస్తున్న జమిలి ప్రయోగం కూడా కానిచ్చేసినట్లౌతుందన్నది మోడీ యోచనగా చెబుతున్నారు. అందుకే ఈ ఏడాది చివరిలో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ ఎన్నికలను కూడా జరిపించేస్తే రాజకీయంగా లబ్ధి పొందే అవకాశాలు మెండుగా ఉంటాయన్నది మోడీ యోచనగా చెబుతున్నారు. పనిలో పనిగా తాము ఏం చెబితే అది చేయడానికి ఎవరెడీ బ్యాటరీలా సదా సిద్ధంగా ఉండే వైసీపీ, బీజేడీ ప్రభుత్వాలను ఒప్పించి ఆయా రాష్ట్రల అసెంబ్లీ ఎన్నికలు కూడా కానిచ్చేస్తే వీటినే మినీ జమిలి ఎన్నికలని ఘనంగా చాటుకుని చేసి చూపించామన్న ఘనతను ఖాతాలో వేసుకోవచ్చన్నది మోడీ యోచనగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ విపక్షాలు గుక్క తిప్పుకునే అవకాశం ఈయకుండా వరుస పెట్టి తాయిలాలు ప్రకటిస్తూ వేగంగా ఎన్నికలకు సమాయత్తమైపోతున్నదంటున్నారు. అంటే నిర్దిష్ట గడువుకంటే మూడు నుంచి నాలుగు నెలలు ముందుగానే సార్వత్రిక ఎన్నికలు జరిగేలా మోడీ సర్కార్ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందంటున్నారు. లోక్‌సభను రద్దుచేసి డిసెంబర్‌లో తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో కలిపి ముందుస్తుకు వెళ్లేందుకు అవసరమైన సన్నాహకాలన్నీ కేంద్రంలోని మోడీ సర్కార్ చాపకింద నీరులా కానిచ్చేస్తోందని అంటున్నారు. ఏపీ, ఒడిషాల అసెంబ్లీ ఎన్నికలు కూడా ముందస్తుగానే జరిపించేయాలని భావిస్తోందంటున్నారు. విపక్షాల ఐక్యతా యత్నాలు ఫలించేందుకు వీలుగా అవి సమగ్రంగా చర్చించుకునేందుకు, సీట్ల సర్దుబాటుపై అవగాహనకు వచ్చేందుకు సమయం లేకుండా ఎన్నికల యుద్ధానికి శంఖారావం పూరించేసి ప్రయోజనం పొందాలన్నది మోడీ సర్కార్ యోచనగా చెబుతున్నారుఏపీ, ఒడిషాల్లో కూడా రిటర్నింగ్ ఆఫీసర్లను కూడా నియమించారు.

# నంద్యాల జిల్లాలో ఇటీవల పలు దేవాలయాల్లో మరియు ఇళ్లలో జరిగిన దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులు అరెస్టు

:-శ్రీ కె.రఘువీరారెడ్డి ఐపిఎస్





నంద్యాల ఆగస్టు 31 పలు దొంగతనాల్లో నిందితులను అరెస్టు చేసి సొత్తు రికవరీ 1.ఎరుకల నల్లబోతుల నాగప్ప ఏరాజు ఏనాగరాజు, తండ్రి లేట్ ఆంజనేయులు, వయసు 42 సం. లు ఖాదరపేట గ్రామం, పామిడి మండలం, అనంతపురం జిల్లా, ప్రస్తుతం బుచ్చమ్మతోపు గ్రామం, మహానంది మండలం, నంద్యాల జిల్లా. 2) చప్పిడి మణి ఎవరు జగన్ ఏ జావిద్ ఇమ్రాన్,తండ్రి: చప్పిడి నరసింహులు, వయసు:32 సం. లు, పెనగలూరు గ్రామం, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా, ప్రస్తుతం భరత్ నగర్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి దగ్గరలో, రాజంపేట టౌన్, అన్నమయ్య జిల్లా.సిసిఎల్: (ఏబీలవనితిశ్రీవ) కేసుల వివరాలు శిరివెళ్ల పిఎస్ సిఆర్.నెం' 1) 40/ 2023 యు/ఎస్ 454,380 ఐపిసి 2). 88 /2023 యు/ఎస్ 457,380 ఐపిసి 3).103/2023 యు/ఎస్ 457,380 ఐపిసి మరియు4). నంద్యాల తాలూకా పిఎస్ సిఆర్.ఔనీ: 150/2023 బీ/ఙ 457,380 ఐపిసి కేసులలో ప్రస్తుతం నిందితులుగా ఉన్నారు.ఇంతకు ముందు ఉమ్మడి కర్నూలు , కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాలలోను, హైదరాబాద్ మరియు కర్ణాటక రాష్ట్రం లోని కొన్ని ప్రాంతాల లోను పలు కేసులలో ముద్దాయిలు. రికవరీ కాబడిన సొత్తు వివరాలు శిరివెళ్ల లో ఇంటిలో దొంగతనం కేసు లో బంగారు వస్తువులు (40/2023 బీ/ఙ 454,380 ఐపిసి): 4 తులాల బంగారు చైన్, 4 తులాల బంగారు గాజులు వీటి విలువ సుమారుగా రూ.2,40,000/ -శిరివెళ్ల మండలము లోని వెంకటాపురం గ్రామము లోని శివాలయం గుడి లో దొంగలించుకొని పోయిన వస్తువులు (సిఆర్. నెం .88 /2023): 04 గంటలు, 01 శివలింగం మీది నాగపడిగ, 06 ఇత్తడి పాత్రలు, 04 అన్నం వండుకునే అండాలు, అమ్మవారి వెండి చేతులు తొడుగులు, 02 అమ్మవారి ఇత్తడి పాదాలు తొడుగులు, 06 దీపారాధన కుందులు, అమ్మవారి చెవి పోగులు, 150 స్టీల్ ప్లేట్లు, 01 రాగి బిందె, 06 ఇత్తడి గిన్నెలు, 04 రాగి చెంబులు, 01 పెద్ద హారతి పళ్ళెం మరియు 06 స్టీల్ చెంబులు మొత్తం వీటి విలువ రూ.80,000/-శిరివెళ్ల మండలము లోని మహాదేవ పురం గ్రామ పరిధి లోని సర్వనరసింహ స్వామి గుడిలో దొంగతనం చేసిన మొత్తం డబ్బులు (103/2023 )రూ.32,261/-నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ పరిది లోని పులిమద్ది గ్రామం లోని గుడి లో దొంగతనం చేసిన వస్తువులు (150/2023):1. అమ్మవారి బంగారు బొట్టుబిళ్ళ 2.అమ్మవారి బంగారు ముక్కుపుడక 3.అమ్మవారి ఎర్రటి రాయి పొదిగిన వెండికిరీటం 4. వినాయకుడి ఎర్రటిరాయి పొదిగిన కిరీటం వాటి మొత్తం విలువ రూ.34,241/- గా ఉండేను. పై 4 కేసులలో మొత్తం విలువ సుమారు 3,86,502/- రూపాయల విలువ చేసే గల వస్తువులు ఒ నగదును మరియు ఏపి02 ఏఆర్ 7493 నెంబర్ గల టీవీఎస్ ఎక్సెల్ సూపర్ మోపెడ్ ను ముద్దాయిల వద్ద నుండి స్వాదీనము చేసుకోవడం జరిగింది. కేసు లలో ధర్యాప్తు లొ భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీరా రెడ్డి, ఐపిఎస్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీ బి.వెంకట్రామయ్య పర్యవేక్షణ లో శిరివెళ్ల సిఐ చంద్రబాబు నాయుడు అధర్వ్యం లో శిరివెళ్ల ఎస్సై సురేష్ మరియు వారి సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం జోడించి దర్యాప్తు చేసి దొంగతనం కేసులోని ముద్దాయిలను పట్టుకొని వారిలో ఏ1 ముద్దాయి యొక్క ఇంటి వద్ద దొంగిలింపబడిన మొత్తం సొత్తు పంచాయితిదార్ల సమక్షంలో సీజ్ చేసుకుని ఏ1, ఏ2 ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగినది మరియు ఒక సిసిఎల్(జువెనల్ )ను అదుపులోకి తెసుకొడమైనది. నిందితులు ఈ దొంగతనాలతో పాటు కర్నూలు, అనంతపురం, కడప, ప్రకాశం, హైదరాబాద్, కర్ణాటక ప్రాంతాలలో లోని అనేక దేవాలయాల్లో విగ్రహాలపై ఉన్న వెండి, బంగారు ఆభరణాలను, హుండీలను దొంగతనం మరియు చేసినట్లు దర్యాప్తులో తెలిసింది.ముద్దాయి(ఏ-1)ఎరుకలి నల్లబోతుల నాగప్ప గతంలో సుమారు 65 దొంగతనం కేసుల్లో జైలుకు పోయాడని దర్యాప్తులో తేలింది. మరియు గతం లొ శిరివెళ్ల పిఎస్ కు సంబదినీచిన 236/2020, 237/2020 కేసులతొ పాటు మరో -10 కేసులలో కూడా ఒక సంవత్సరం పాటు జైల్ శిక్ష పడడం జరిగినది.ఏ2 ముద్దాయి అయిన మణి పైన గతంలో 4 దొంగతనం కేసులు కలవు. సదరు కేసులు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉన్నాయి.ఏ1, ఏ2 లకు కడప సెంట్రల్ జైల్ లో శిక్ష అనుభవిస్తున్న

సమయం లో పరిచయం ఏర్పడి జైల్ నుండి బయటికి రాగానే కలిసి దొంగతనములు చేయటం ప్రారంభించినారు.ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి ఛేదించిన ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీవెంకట్రామయ్య, శిరివెళ్ల సిఐ యం.చంద్రబాబు నాయుడు, శిరివెళ్ల ఎస్ఐ శ్రీ బి.సురేష్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఎన్.కృష్ణయ్య, వి.నాగేంద్రుడు కానిస్టేబుల్ కిరణ్ కుమార్, శ్రీనివాసులు,నీలకంటమ్ లను నంద్యాల జిల్లా జిల్లా ఎస్పి శ్రీ రఘువీరారెడ్డి ఐపిఎస్, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కింది సూచనలు జిల్లా ప్రజలకి చేసినారు.జిల్లా లోని అన్నీ ప్రార్ధనా స్థలాల వద్ద నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

# మండలంలో కొత్త పింఛన్లు పంపిణీ..



కోసిగి, సెప్టెంబర్ 01 (విభారె న్యూస్) కోసిగి మండలంలో ఈనెల 1వ తేదీన కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టడం జరిగింది . అందులో భాగంగా కోసిగి మండలంలో శుక్రవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, యువనేత ధరణీ రెడ్డి, మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మేజర్ గ్రామ పంచాయతీ లో సర్పంచ్, ఎస్. అయ్యమ్మ అధ్యక్షతన ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ , ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షుడు నాడిగేని నరసింహులు ఆధ్వర్యంలో మంజూరైన పింఛన్లు సచివాలయం లో పంపిణీ చేశారు. కోసిగిలో ఐదు సచివాలయలకు సంబంధించి 33 మందికి పింఛన్లు మంజులైనట్లు తెలిపారు . కోసిగి మండలంలో మొత్తం 307 మంది అవ్వతాతా, వికలాంగులకు మరియు వితంతు వులకు కొత్త పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. అలాగే మండలంలో గత నెలలో 6950 మంది పింఛన్ల దారులు ఉన్నారన్నారు .ఈ నెలతో 7257 మంది పింఛన్దారులు ఉన్నట్లు స్పష్టం చేశారు . వీరందరికీ నగదు 2కోట్ల 2 లక్షల 12,500 రూపాయలు మంజూరైనట్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు .ఈ కార్యక్రమంలో నచివాలయు కన్వీనర్ , గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు ఫీజుల్లో 60 శాతం కల్పించాలి.

- ఇన్చార్జి కలెక్టర్ కి ఏపీజేఎఫ్ వినతి.

కర్నూలు సెప్టెంబర్ 1 విభారె న్యూస్.జిల్లాలో వివిధ ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో జర్నలిస్టులుగా విధులు నిర్వర్తిస్తున్న వారి పిల్లలకి ప్రైవేట్ విద్యా సంస్థల్లో 60 శాతం రాయితీ కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకు వినతి పత్రం అందజేశారు. ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, సాయికుమార్ నాయుడు, ఫోటోగ్రాఫర్స్, అసోసియేషన్ అధ్యక్షుడు రామస్వామి, శ్రీనాథ్ రెడ్డి, డిఎస్ ప్రసాదరావు, ఉరుకుంద, నందకిషోర్ ఆధ్వర్యంలో జర్నలిస్టు బృందం జేసిన కలిసిన వారిలో ఉన్నారుఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, సాయికుమార్ మాట్లాడుతూ అనేక మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులుచాలీ చాలని వేతనాలతో జీవనోపాధి సాగిస్తున్న విషయాన్ని ఇన్చార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తమ పిల్లలకు మంచి విద్యను అందించేందుకు అవస్థలు పడుతున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలోని పలు ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పదవ తరగతి వరకు ఫీజు మొత్తాల్లో 60 శాతం రాయితీ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు మంచి విద్యను అందించేలా ఆయా యాజమాన్యాలకు తమరు ఆదేశాలను జారీ చేయాల్సిందిగా కోరారు. ఇప్పటికే రాష్ట్రంలోనీ పలు జిల్లాల్లో ఈ అవకాశం జర్నలిస్టుల పిల్లలకు అందుబాటులో ఉంది. మన జిల్లాలో సైతం కొన్ని యాజమాన్యాలు 60 శాతం రాయితీతో విద్యను అందిస్తున్నాయి. అయితే కొన్ని యాజమాన్యాలు అందుకు విముఖత వ్యక్తం చేస్తున్నాయి. కావున ఈ విషయంలో శ్రద్ధ వహించి, జర్నలిస్టుల పిల్లలకు తగిన న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాము.





# కౌలు రైతులకు రైతు భరోసా డబ్బులు రైతున్నల ఖాతాలో జమ చేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి

పెద్దకడబూరు సెప్టెంబరు 01 :ґ ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండల వ్యవసాయ అధికారి యం. వర ప్రసాద్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి ప్రకటనలో తెలియచేసారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 2023 సంవత్సరంలొ ఇప్పటిదాకా 698 మంది సాగుదారులకు కౌలు రైతు పత్రాలు జారీ చేయటం జరిగిందని అందులో 271 మంది భూమి లేని రైతులను గుర్తించి రైతు భరోసా పోర్టల్ లొ అప్లోడ్ చెయ్యటం జరిగిందని వారికందరికి మొదటి విడతలొ భాగంగా ఒక్కొకరికి రూ.7500 చొప్పున ఈరోజు 20,32,500 విడుదల చేయటం జరుతుందన్నారు.కౌలు రైతు పత్రాలు పొందిన రైతులు అందరు పంట నమోదు చేసుకున్నట్లయితే పంటనష్టం కూడా పొందవచ్చని గుర్తుచేసారు. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మునుపెన్నడు లేని విదంగా ఈసారి అధిక సంఖ్యలో కౌలు రైతులు లబ్ది పొందటం జరిగిందని, జగనన్న సురక్ష కార్యక్రమంలొ భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి కౌలు రైతులను గుర్తుంచటంలొ సహకరించిన వ్యవసాయశాఖ, రెవెన్యూ సిబ్బందికందరికి కౌలు రైతులతరపున కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి భయానీదోళనలకు తావివ్వకుండా కౌలు పత్రాలు మంజూరుకు సహకరించిన భూయజమానులకు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.కౌలు రైతుల సమస్యలు తీర్చటంలొ ఈ ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తుందని లబ్దిదారులకందరికి అభినందనలు తెలిపారు.కౌలు రైతులకు రుణాలు కూడా మంజూరు చేసేవిదంగా చూడాలని బ్యాంక్ అధికారులను కోరారు.



## స్టీల్ ప్లాంట్ లో అగ్ని ప్రమాదం..కార్మికులు సురక్షితం

విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఎస్ ఎం ఎస్ వన్ లో గురువారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి సుమారు పది గంటల సమయంలో క్రేన్ తో ల్యాడిల్ లిఫ్ట్ చేస్తుండగా అకస్మాత్తుగా లాటిల్ నాజిల్ లీకవ్వడంతో ద్రవం మొత్తం నేలపాలు అయింది. దాంతో మంటలు చేలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి విశాఖ స్టీల్ ప్లాంట్ ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేసారు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

నెల్లూరు :ఉమ్మడి నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం పోటి పాలెం క్రాస్ రోడ్ వద్ద ద్విచక్రవాహనాన్ని కారు వేగంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో వెళుతున్న ముగ్గురు వ్యక్తులలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి ఒకరికి స్వల్ప గాయాలు గాయపడిన వ్యక్తుల్లో సురేష్ జగదీష్ కు తీవ్ర గాయాలు కాగా మూడో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి వివరాల్లోకి వెళితే నాయుడు పేట నుండి తిక్కవరంలో ఉన్న అక్కకు రాఖీ కట్టి తిరిగి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది చిల్లకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## గంగవరం పోర్టు కార్మికుల చర్చలు సఫలం

విశాఖపట్నం : విశాఖ గంగవరం పోర్టు కార్మికుల నేతలతో చర్చలు సఫలం అయ్యాయని మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు.విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అమర్నాథ్ సమక్షంలో అఖిలపక్షంతో జరిగిన చర్చలు సఫలం అయ్యాయి.ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ విలేఖరులతో మాట్లాడుతూ..గంగవరం పోర్టు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని అన్నారు. రేపటి నుంచి కార్మికు లు విధులకు హాజరు అవుతారని చెప్పారు.రెండు వేల రూపాయల ఇంక్రి మెంట్,10 వేల రూపాయలు బోనస్ చెల్లించేందు కు గంగవరం పోర్ట్ యాజ మాన్యం అంగీకరించిందని తెలిపారు.25లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిం పు నాలుగు కార్పొరేట్ ఆస్ప త్రులతో వైద్య సేవలు కల్పిస్తామన్నా రు.సమ్మె సమయంలో 22రోజులకు వేతనం చెల్లింపు ఉంటుందన్నారు. కార్మికులకు మేజర్ హాస్పటల్లో మెడికల్ ఫెసిలిటీ కల్పిస్తామన్నారు.ఆందో ళన చేసిన 5 గురు కార్మికులను బేషరతుగా విధుల్లోకి తీసుకుంటామని మంత్రి అమర్నాథ్ తెలిపారు.

# రొయ్యల చెరువులో విషం...

ఏలూరు, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) రొయ్యల సాగులో పోటీతత్వాన్ని పక్కన పెట్టి, పగతో రగలి పోతున్నారు. సాగులో పోటీ పడి శభాష్ అనిపించుకోకుండా, ఇతరులపై విషం కక్కుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటీవల ఆక్వా చెరువు సాగులో పెరిగిన విష సంస్కృతి బుసలు కొడుతోంది. ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు చెరువుల్లో విషం కలుపుతున్నారు కొందరు ప్రబుద్ధులు. తమ కంటే అధిక లాభాలను పొందుతున్నవారి రొయ్యల చెరువల్లో విష ప్రయోగం జరిపి, ఆర్థికంగా దెబ్బ తీసేలా చూస్తుండడం ఆ రంగం రైతులను కలవర పెడుతోంది.పగ ప్రతీకారాలతో రగిలి పోతున్న కొందరు, తమ ప్రత్యర్థుల వ్యాపారాలపై విష ప్రయోగానికి దిగుతున్నారు. ఈ మేరకు ప్రత్యర్థులను ఆర్థికంగా కోలుకోనీయకుండా చేసి వికృత ఆనందాన్ని పొందాలని చూస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా రామన్న పాలెంలో సాగిరాజు కృష్ణంరాజు రైతుకు చెందిన ఆక్వా చెరువులో విష ప్రయోగంకు దిగారు. మొత్తం ఏడు ఎకరాల్లో వేసిన రొయ్యలు అన్నీ మృత్యువాత పడడంతో పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది.ఆక్వా రైతుగా ఉన్న సాగిరాజు కృష్ణంరాజు.. ప్రతీ రోజూ చెరువు దగ్గరకు వచ్చి రొయ్యల సాగును చూసుకుని ఇంటికి వెళ్తుండేవాడు. కానీ గురువారం ఉదయం వచ్చి చెరువును చూసే సరికి అందులోని రొయ్యలు అన్నీ మృత్యువాత పడి ఉండడంతో కలవరం చెందాడు. కారణం ఏమై ఉంటుందని పరిసరాల్లో వెతకగా ఎలుకల మందు కలిపిన సంచిని గుర్తించాడు. వాటి ఆధారంగా తాను అనుమానిస్తున్న చిన బాబు అనే వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 10 టన్నుల వరకు రొయ్యలు మృతి చెందడంతో రైతు కృష్ణంరాజు ఈ ఒక్క నెలలోనే రూ. 40 లక్షలు నష్టపోయాడు.అయితే ఇలా జరగడం ఇదే తొలి సారి కాదని, గత నెలలో కూడా ఇదే విధంగా జరిగింది అంటున్నాడు కృష్ణంరాజు. అప్పుడు ఏకంగా కోటి రూపాయల వరకు నష్టపోయాని తెలిపాడు. కాగా, ఆక్వా రంగం అంటేనే కోట్లలో వ్యాపారం ఉంటుంది. ఒకరు ఎదగడాన్ని మరొకరు జీర్ణించుకోలేక పోతున్నారు. పగలు ప్రతీకారాలు పెంచుకుని ఇతరులకు నష్టం వాటిల్లేలా చేయాలని ప్రయత్నిస్తున్నారు. వ్యాపారం అంటే పోటీ తత్వం ఉండాలి కానీ, ఇలా ఒకరిపై ఒకరు కక్షలతో రగిలిపోయి వ్యాపారాలను దెబ్బతీసుకునేలా ప్రవర్తించడం సరికాదని స్థానికులు అంటున్నారు.

# ఏపీలో ఇసుక వార్...

విజయవాడ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మూడు రోజుల పాటు తెలుగుదేశం పార్టీ ఇసుక తవ్వకాల పై జగన్ ను టార్గెట్ గా చేసుకొని ఆందోళనలు చేయటంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎదురు దాడిని ప్రారంభించింది.2014 నుండి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఇసుక తవ్వకాలు, అందుకు సంబందించి జరిగిన ఆర్ధిక వ్యవహారాలు, పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. దొంగే దొంగా.. దొంగా అంటే ఎలా అంటూ ప్రత్యేక బుక్ లెట్ ను ప్రచురించింది. ఇసుకను దోచేసిన వారే దోపిడీ అంటున్నారని, కరకట్ట పై చంద్రబాబు ఇంటి వెనుకే ఇసుక దొపిడి చేస్తే కనిపించలేదా అని పార్టీ నాయకులు ప్రశ్నించారు. సర్కార్ ఖజానాకు సున్నం పెట్టారని.. ఉచిత ఇసుక అని ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ లోకి పంపి పెద్ద ఎత్తున సొమ్ములు చేసుకున్నారని ?రోపించారు. చంద్రబాబు పాలన లో పారదర్శకతతో కూడిన ఇసుక అణువంతయినా లేదని వైఎస్ఆర్ సీపీ మండిపడింది. చంద్రబాబు హయాంలో జరిగిన ఇసుక అవకతవకలకు సంబంధించిన వివరాలు, అప్పటి ఫోటోలతో సహా వివరాలను ప్రచురించారు.చంద్రబాబు హయాంలో జరిగిన ఇసుక తవ్వకాల విషయంలో అప్పటి శాసన సభ్యుడిగా ఉన్న చింతమనేని ప్రభాకర్ పశ్చిమ గోదావరి జిల్లాలో అధికారులను అడ్డుకోవటం, వారి పై దాడులకు పాల్పడిన ఘటన పై వైఎస్ఆర్ సీపీ విడుదల చేసిన బుక్ లెట్ లో ఫోటోలతో సహా ప్రచురించారు. ఇసుక తవ్వకాలను అడ్డుకున్న ఎమ్మార్వో పై దాడికి పాల్పడిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇసుక అక్రమ తవ్వకాల పై ఫోటోలు, వీడియోలతో సహా ఆధారాలు ఉన్నాయని వాటికి తెలుగు దేశం పార్టీ ఎం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే ఇసుక కు విధానం అంటూ లేకుండా చేసి తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకులు అక్రమాలకు తెర తీశారని, అడిగిన అధికారులను, ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలను బెదిరించి అక్రమ కేసులు పెట్టించి, వేధింపులకు గురి చేశారని పేర్కొన్నారు..ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని ఇసుకాసురుడు అంటూ చంద్రబాబు విమర్శలు చేయటం పై గనులు, విద్యుత్, పర్యవరణ శాఖ మంత్రి పెద్ది రెడ్డి ఫైర్ అయ్యారు.

ఇసుక రీచ్ ల దగ్గర తెలుగు దేశం పార్టీకి చెందిన నేతలు ధర్నా చేయటం, విడ్డూరంగా ఉందని అన్నారు. ఇసుక గురించి మాట్లాడే అర్హత చంద్రబాబు కి లేదని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు హయాంలో జరిగిన ఇసుక దోపిడీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను కూడ మంత్రి పెద్దిరెడ్డి విడుదల చేశారు. ఇసుక లో ఒక విధానము లేకుండా చంద్రబాబు చేశారని, చంద్రబాబు హయాంలో ఇసుక దోపిడీ జరిగిందనేని వాస్తవమని పేర్కొన్నారు. ఇసుక లో లోకేష్ కి నెలకు 500 కోట్లు అందినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో అక్రమ ఇసుక తవ్వకాల పై ఔటు 100కోట్లు జరిమానా వేసిందని గుర్తు చేశారు.చంద్రబాబు, లోకేష్, తెలుగుదేశం పార్టీకి చెందిన నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయని అన్నారు. చంద్రబాబు పేరుతో చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా లేదన్నారు. హోదాకి బదులు ప్యాకేజ్ తీసుకోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చంద్రబాబు స్క్రిప్ట్ ఇస్తాడు పవన్, లోకేష్ మాట్లాడతారని పెద్ది రెడ్డి అన్నారు.

# అమల్లోకి రిజిస్ట్రేషన్ 2.0

విజయవాడ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ఆస్తుల రిజిస్ట్రేషన్ విధానం ఆంధ్రప్రదేశ్ లో మారింది. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి కొత్త రిజిస్ట్రేషన్ల విధానం అమలులోకి వచ్చింది రిజిస్ట్రేషన్ల శాఖలో ఉన్న అంఖీఆ 1.0 స్థానంలో. అంఖీఆ 2.0 ను తీసుకొచ్చింది ప్రభుత్వం. కొత్త విధానంతో రిజిస్ట్రేషన్ విధానం సులువు అవుతుంది. అయితే అనేక రకాల అనుమానాలు నిపుణుల్లో వ్యక్తమవుతున్నాయి. కొత్త కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ రూపకల్పన ను ప్రభుత్వం చేపట్టింది. ఆన్ లైన్ లోనే దస్తావేజులు తయారీ, స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు కూడ కల్పించారు. రిజిస్ట్రేషన్ ఆఫీసుల వద్ద ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితి కి చెక్ పెట్టటంతో పాటుగా, అక్రమాకుల ఆస్కారం లేకుండా నూతన విధానం ఉంటుందని చెబుతున్నారు. వినియగదారులు సొంతంగా ఆన్లైన్ లో దస్తావేజులోని వివరాలు నమోదు చేసుకుని ఫీజు చెల్లించే అవకాశం కూడా కల్పించారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన 20 నిమిషాల్లోనే దస్తావేజులు జారీ కానున్నాయి. ఈ నెల 15 నుంచి పూర్తి స్థాయిలో అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది, ఏపీ సర్కారు. దీని వలన రిజిస్ట్రేషన్ విధానంలో పారదర్శకత ఏర్పడుతుందని చెబుతున్నారు. ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ సదుపాయం అమలులోకి రావటానికి కొంత సాంకేతిక సమస్య ఎదురు అవుతుందని ప్రభుత్వం ముందుగానే స్పష్టం చేసింది. నూతన వర్షన్ కావటంతో రిజిస్ట్రేషన్ ను చేసుకునేందుకు ఇచ్చిన ఆప్షన్ లు పై కొంత అవగాహన ఉండాలని కూడ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరో వైపున నూతన వర్షన్ అమలు పై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని దీని వలన ఆరంభం లో కొంత వరకు ఇబ్బందులు ఉంటాయని, అయితే ఎట్టి పరిస్దితుల్లో సెప్టెంబర్ 15 నుండి పూర్తి స్దాయిలో అన్ని జిల్లాల్లో కూడ అమలులోకి తెస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్లు చేసే విదానం అమలులోకి రావటం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా వ్యక్తిగత



సమాచారం అంతా బహిర్గతం అవుతుందని, ఆస్తులకు సంబంధించిన పత్రాలు సైతం బహిరంగంగా అందరికి అందుబాటులోకి వచ్చే ప్రమాదం ఉందనే ప్రచారం కూడ జరిగింది. దీని పై సర్కార్ కూడ క్లారిటి ఇచ్చింది. వ్యక్తిగత సమాచారం, డేటా చోరీలు జరిగే అవకాశం లేకుండానే అప్ డేట్ వర్షన్ లో పూర్తి భద్రత, పారదర్శక సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లుగా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. మరో వైపు ప్రభుత్వం కొత్త రిజిస్ట్రేషన్ల విధానం అమలు చేయటం పై డాక్యుమెంట్ రైటర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లు ఇప్పటికే పెన్ డౌన్ చేసి తమ నిరసన తెలుపుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్లు కూడ చాలా తక్కువగా జరుగుతున్నాయి. దశాబ్దాలుగా తాము ఇదే పని చేసుకొని జీవనం సాగిస్తున్నామని, అయితే సర్కార్ తన జీవనోపాధిని దెబ్బ తీసే విధంగా అప్ డేట్ వర్షన్ తో సచివాలయాల్లో కూడ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవటం దారుణమని పేర్కొన్నారు.

# ఏపీలో పొత్తులు లెక్కలు

ఏలూరు, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ఏపీలో రానున్న ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీల పొత్తు ఉంటుందా? పొత్తు ఉంటే ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం జనసేన, బీజేపీలకు ఎన్ని అసెంబ్లీ సీట్లు కేటాయిస్తుంది? ఎన్ని లోక్ సభ స్థానాలు కేటాయిస్తుంది? అన్న ప్రశ్నలు తలెత్తడం సహజం. ఇప్పటికే పొత్తులో ఉన్న జనసేన, బీజేపీలు టీడీపీతో పొత్తు కోసం ఎన్ని సీట్లు డిమాండ్ చేస్తున్నాయి? ఇలా చాలా రోజులుగా ఇవే ప్రశ్నలు రాజకీయ సర్కిల్స్ లో సర్క్యులేట్ అవుతున్నాయి. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఈ అంశంపై మాట్లాడిన ప్రతిసారి, చంద్రబాబు బీజేపీ నేతలతో కలిసినా, పవన్ కళ్యాణ్ తో కలిసినా పొత్తు ఖరారైందని.. జనసేన-బీజేపీలకు కేటాయించిన సీట్లు ఇవేనంటూ కథనాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. అయితే తాజాగా ఢిల్లీలో జరిగిన తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ స్మారకార్థం రూ.100 నాణెం విడుదల కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమైన చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు చెప్పుకొచ్చారు.ఢిల్లీ పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు.. రాష్ట్రంలో ఓట్ల తొలగింపుపై ఈసీకి ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే బీజేపీతో తమకు వ్యక్తిగత శత్రుత్వం లేదని.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసమే బీజేపీతో విభేదించామని చెప్పారు. ఇక సమయం వచ్చినపుడు పొత్తుల గురించి చెప్తానని.. కాలమే పొత్తులను నిర్ణయిస్తుందని చంద్రబాబు చెప్పారు. కాగా, చంద్రబాబు అలా నడ్డాతో భేటీ అయ్యారో లేదో ఇలా జాతీయ మీడియా నుండి లోకల్ మీడియా వరకూ మళ్ళీ యథావిధిగా పొత్తులపై కథనాలు వండి వార్చాయి. బీజేపీ అనుకూల మీడియా ఈ అంశంపై స్పెషల్ ఫోకస్ పెట్టి మరీ ప్రసారాలు చేసింది. చంద్రబాబు బీజేపీతో పొత్తు కోసం చర్చలలో ఏకంగా బీజేపీకి 25 ఎమ్మెల్యే సీట్లు, 5 ఎంపీ సీట్లు ఆఫర్ చేశారని కథనాలు వదిలారు. దీంతో ఈ అంశం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అయితే ఈ వార్తా కథనాలన్నీ బీజేపీ అనుకూల మీడియా వండి వార్చినవేనన్న చర్చ కూడా సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. వాస్తవానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో బీజేపీకి 25 ఎమ్మెల్యే స్థానాలు, 5 ఎంపీ స్థానాలను టీడీపీ కేటాయిస్తుందనడం వాస్తవానికి దూరంగా ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. బీజేపీ కేంద్రంలో అధికార పార్టీ కావచ్చు కానీ ఏపీలో ఆ పార్టీకి కనీసమైన స్టేక్ కూడా లేదు. నిండా ఒక శాతం ఓటింగ్ కూడా లేదు. మరోవైపు ఒంటరిగానైనా ఈసారి టీడీపీ అధికారం దక్కించుకుంటుందని ఇప్పటికే పలు సర్వేలు పేర్కొన్నాయి. జనసేన-బీజేపీలతో కలిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని చెప్తూనే.. టీడీపీ ఒంటరిగా పోటీ చేసినా వందకు తగ్గకుండా స్థానాలను సొంతం చేసుకుంటుందని పలు సర్వేలు వెల్లడించాయి. మూడ్ ఆఫ్ ది నేషన్ పేర ఇండియా టుడే నిర్వహించిన సర్వేలో ఏపీలో పొత్తులతో సంబంధం లేకుండానే తెలుగుదేశం 15 లోక్ సభ స్థానాలలో విజయకేతనం ఎగుర వేస్తుందని పేర్కొంది. మరోవైపు బీజేపీ కలిసిరాకపోయినా పొత్తుకు జనసేన సిద్ధంగా ఉంది. బీజేపీని దూరం పెడితే.. పవన్ కళ్యాణ్ పొత్తు ఎటూ ఉంటుంది.

# విశాఖలో కలకలం రేపుతున్న జీవీఎల్ హోర్డింగ్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) విశాఖపట్నంలో అనేక చోట్ల టీమ్ జీవీఎల్ పేరుతో భారీ హోర్డింగ్ లు ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 2న సూర్యునిపై అధ్యయనానికి భారత అంతరిక్ష సంస్థ ఇస్రో ప్రారంభించబోయే ఆదిత్య ఒ1 ప్రాజెక్ట్ విజయాన్ని కాంక్షిస్తూ 'టీం జీవీఎల్ ' పేరుతో జగదాంబ సెంటర్, రైల్వే స్టేషన్, మురళీనగర్ తో పాటు అనేక ప్రధాన కూడళ్లలో ప్రత్యేక హోర్డింగులు ఏర్పాటు చేశారు. ప్రధాని మోడీ సారథ్యంలో చంద్రయాన్ ఘన విజయం ఆదిత్యా-ఒ1 ప్రయోగ విజయానికి కూడా మార్గం సుగమం కావాలని కాంక్షిస్తూ 'మోడీ 4 వరల్డ్', 'జీవీఎల్ 4 వైజాగ్' అంటూ వినూత్న ప్రచారం చేపట్టారు. బీజేపీ నుంచి పురంధేశ్వరి పార్లమెంటుకు పోటీ చేస్తారనే.. ఆయన ముందుగానే ప్రచారం మొదలు పెట్టారని టాక్ ఆఫ్ ది టౌన్. 2009లో పురుంధరేశ్వరి విశాఖ లోక్సభ స్థానం నుంచే పోటీ చేసి విజయం సాధించారు. కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. ఆ తర్వాత 2014లో ఆమె రాజంపేట లోక్సభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2019లో విశాఖ లోక్సభ స్థానం నుంచి బరిలోకి దిగారు. అయితే అప్పుడు ఆమెకు వచ్చింది కేవలం 33 వేల ఓట్లు మాత్రమే. 2019 తర్వాత ఆమె భారతీయ జనతా పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా పలు రాష్ట్రాల బాధ్యతలు, మహిళా మోర్చా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉండడంతో విశాఖపై ఆమె దృష్టి సారించిన సందర్భాలు చాలా తక్కువే. దీంతో ఇదే మంచి సమయమూ.. అంటూ జీవీఎల్ హోర్డింగ్ లు పెట్టేశారు. ఇప్పటికే తాను విశాఖ నుంచి పోటీ చేసేందుకు అధిష్టానం అనుమతి తీసుకుని వాళ్ళ సూచన మేరకే పని చేస్తున్నట్టుగా జీవీఎల్ చెబుతుండటం కొసమెరుపు. గతంలోనూ జీవీఎల్ వర్సెస్ పురంధేశ్వరి ట్విటర్ వార్ వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా జీవీఎల్ ట్వీట్ చేస్తూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఎన్టీఆర్ విగ్రహాలే కనిపిస్తాయని వాళ్ళిద్దరూ గొప్ప నాయకులే కానీ వంగవీటి మోహన్ రంగా విగ్రహాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ట్వీట్ చేశారు. దానిపై పురందేశ్వరి స్పందిస్తూ, ఎన్టీ రామారావు, వైయస్ రాజశేఖర్ రెడ్డి లు ఇద్దరూ సంక్షేమ ప్రధాతలు అనీ, లెజెండరీ నాయకులని, వాళ్ళ గురించి మాట్లాడే అర్హత జీవీఎల్ కు లేదన్నట్టు ట్విట్టర్ వేదికగానే స్పందించారు. అయితే జీవీఎల్ దానిపై స్పందించలేదు. కానీ ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు అప్పట్లో బహిర్గతమైంది. ఇది ఇప్పటికీ కొనసాగుతోందని హోర్డింగ్ ల ద్వారా తెలుస్తోంది.మరో వైపు టీవల బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గుపాటి పురందేశ్వరికి కూడా విశాఖ లోక్సభ నుంచి పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నారట. 2009లో పురుంధరేశ్వరి విశాఖ లోక్సభ స్థానం నుంచే పోటీ చేసి విజయం సాధించారు. కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. ఆ తర్వాత 2014లో ఆమె రాజంపేట లోక్సభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2019లో విశాఖ లోక్సభ స్థానం నుంచి బరిలోకి దిగారు. అయితే అప్పుడు ఆమెకు వచ్చింది కేవలం 33 వేల ఓట్లు మాత్రమే. 2019 తర్వాత ఆమె భారతీయ జనతా పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా పలు రాష్ట్రాల బాధ్యతలు, మహిళా మోర్చా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉండడంతో విశాఖపై ఆమె దృష్టి సారించిన సందర్భాలు చాలా తక్కువే. దాంతో జీవిఎల్కు మంచి అవకాశం లభించినట్టు అయిందట. అయితే పార్టీ అధ్యక్షురాలు ఆయిన తర్వాత పురంధరేశ్వరి విశాఖ లోక్సభ నుంచి మళ్లీ పోటీ చేసే అవకాశం ఉన్నట్టు వార్తలు వినిపించాయి. రాష్ట్ర అధ్యక్షురాలి హోదాలో అందులోనూ గతంలో విశాఖ నుంచే లోక్సభకు ఎంపికై, మాజీ కేంద్రమంత్రిగా చేసిన ఆమె.. తిరిగి ఆక్కడ నుంచే పోటీ చేస్తానంటే.. అధిష్టానం కూడా ఆలోచించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే జీవీఎల్ అలెర్ట్ అయ్యారట.

# ఉద్యోగ సంఘాల మధ్య జీపీఎస్ పంచాయితీ

గుంటూరు, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) జీపీఎస్పై కసరత్తు చేస్తున్న ఏపీ సర్కార్.. త్వరలోనే ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. పీఆర్సీ ఉద్యోగి కంట్రీబ్యూషన్ మినహా మిగిలిన అన్ని ప్రయోజనాలు ఇస్తామని చెప్తోంది. అయితే, జీపీఎస్లో మరికొన్ని అంశాలు చేర్చాలని ఉద్యోగ సంఘాలు అడుగుతున్నాయి. దీనిపై అధ్యయనం చేసిన నిర్ణయం తీసుకుంటామని ఏపీ సర్కార్ చెప్తోంది. మరోవైపు... జీపీఎస్ను కొన్ని ఉద్యోగ సంఘాలు అంగీకరిస్తే... మరికొన్ని ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. దీంతో ఉద్యోగ సంఘాల మధ్య పంచాయితీ కొనసాగుతోంది.50శాతం పింఛన్ గ్యారంటీతో పాటు పలు ప్రయోజనాలు అందిస్తామని చెప్తోంది. అయితే, ఈ విషయంలో ఉద్యోగ సంఘాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పలు ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వాలు ఇచ్చే ప్రయోజనాలను తీసుకోవాలని అంటున్నాయి. మరికొన్ని ఉద్యోగ సంఘాల నేతలు జీపీఎస్ ప్రతిపాదనను వ్యతిరేకించాలని పిలుపునిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన జీపీఎస్.. ఉద్యోగులను నిలువునా ముంచేలా ఉందని కొన్ని సంఘాలు ఆరోపిస్తున్నారు. ఉద్యోగులు తమ జీవిత కాలంలో ప్రతి నెలా పొదుపు చేసిన 10 శాతంతోపాటు ప్రభుత్వం జమ చేసే వాటా మొత్తాన్ని తీసేసుకొని... 50 శాతం గ్యారంటీ పింఛన్ ఇస్తామంటోదని... లేదంటే 25శాతమే ఇస్తామంటోందని చెప్తున్నారు. ఈ లెక్కన సీపీఎస్ ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత వచ్చే ప్రయోజనాలు పెద్దగా ఏమీ ఉండవనేది వారి వాదన.అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దు చేస్తామని పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారు సీఎం జగన్. ఆ హామీని నిలబెట్టుకోవాలని... పాత పింఛను పథకం ఓపీఎస్ను అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ఓపీఎస్ అమలు కుదరదని తేల్చిచెప్పేసింది ఏపీ ప్రభుత్వం. ఆ స్థానంలో జీపీఎస్ను ప్రవేశపెట్టేందువకు కసరత్తు చేస్తోంది. 50శాతం గ్యారెంటీ పింఛన్తోపాటు పలు ప్రయోజనాలు అందిస్తామని చెప్తోంది. ఏపీ ఉద్యోగ సంఘాలతో జీపీఎస్పై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. జీపీఎస్ విధానంలో మరికొన్ని అంశాలు చేర్చాలని ఉద్యోగ సంఘాలు అడిగాయన్నారు మంత్రి బొత్స. వారు అడిగిన అంశాలపై అధ్యయనం చేసిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పామన్నారు.జీపీఎస్ విధానంలో 50శాతం పింఛన్ రావడం సంతోషకరమే అంటున్నారు ఏపీ అమరావతి ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు. జీపీఎస్కు తాము అంగీకరిస్తామన్నారు. అయితే... డ్రాఫ్ట్లో ఏ అంశాలు ఉన్నాయో తమకు స్పష్టత లేదన్నారు. ఓపీఎస్కు జీపీఎస్ దగ్గరగా ఉండటం వల్లే చర్చలకు వచ్చామన్నారు. కానీ.. జీపీఎస్లో ఉండి సీపీఎస్ డబ్బులు తీసుకుంటే పింఛను తగ్గుతుందని చెప్పారు. జీపీఎస్లో పీఆర్సీ అమలు కాదని... సీపీఎస్లో ఉండాలనుకుంటే ఉండొచ్చు... లేదంటే జీపీఎస్లో చేరొచ్చని చెప్పారు. జీతంలో 50శాతం డీఆర్ ఇస్తామంటున్నారని చెప్పారు బొమ్మరాజు. సీపీఎస్ ఉద్యోగి చనిపోతే వారి వాటా మొత్తం వెనక్కి ఇచ్చే అంశంపైనా చర్చ జరిగిందని చెప్పారు. ఓపీఎస్ వారికి వస్తున్నవన్నీ సీపీఎస్ వారికి అమలు చేయాలని కోమన్నారు. దీనిపై మరో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారంటున్నారు. జీవీ ఎన్ సమావేశంలో ఉద్యోగ సంఘాల మధ్య చీలిక వచ్చింది.

## సెప్టెంబర్ 2వ తేది నాటికి పెండింగ్ లో ఉన్న అర్హుల పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

### జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కందనవోలు కర్నూలు, సెప్టెంబర్ 01:- సెప్టెంబర్ 2వ తేది నాటికి పెండింగ్ లో ఉన్న అర్హుల పెన్షన్ల వెరిఫికేషన్ చేసే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓ లు, తదితరులతో హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ, విద్యా శాఖ తదితర అంశాలపై జిల్లా ఇంఛార్జి కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ కి సంబంధించి బిలో బేస్మెంట్ లెవెల్ నుండి బేస్మెంట్ లెవల్ స్థాయికి జీరో పురోగతి చేసిన కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆస్పరి మండల ఎంపీడీవోలతో మాట్లాడుతూ మండలాలకు రోజువారి నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలని ఇంఛార్జి కలెక్టర్ అదేశించారు. బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయి వరకు స్టేజ్ కన్వర్షన్లో జీరో పురోగతి నమోదు చేసిన ఆదోని అర్బన్, కర్నూలు, సి.బెల్గల్, కోడుమూరు మండలాల హౌసింగ్ ఏ ఈ లతో మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత హౌసింగ్ ఏ ఈ లను ఆదేశించారు. లేబర్ కొరత ఉందని ఇంఛార్జి కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వారితో కో ఆర్డినేట్ చేసుకొని లేబర్ కొరత లేకుండా చూసుకోవాలని హౌసింగ్ పిడి ని ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి చివరి దశలో ఉన్న వాటిని పూర్తి చేయడంలో నిర్దేశించిన లక్ష్యాలను కర్నూలు, కల్లూరు, కృష్ణగిరి, పత్తికొండ, మద్దికేర, ఓర్వకల్లు, తుగ్గలి మండలాలు సాధించలేకపోయారని అందులో ముఖ్యంగా పత్తికొండ, ఆదోని మండలాలకు ఇచ్చిన పురోగతిలో సగం కంటే తక్కువ చేస్తున్నారని ఈ విధంగా చేస్తే అనుకున్న లక్ష్యాలు చేరలేరని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు స్టేజ్ కన్వర్షన్ పనులలో, చివరి దశలో ఉన్న వాటిని పూర్తి చేసే పనులకు సంబంధించి పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్మించాల్సిన చెత్త సంపద తయారీ కేంద్రాలు సెప్టెంబర్ 15 నాటికి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల ఎంపీడీవోలను ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా చెత్త సంపద తయారీ కేంద్రాలు బిలో బేస్మెంట్ స్థాయి లో కౌతాళం, పెద్దకడబూరు, కోసిగి, దేవనకొండ, కల్లూరు, తుగ్గలి మండలాలలో ఉ న్నాయని, వాటిని వారం రోజుల్లో స్టేజ్ కన్వర్షన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యా శాఖ గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో కి సంబంధించి ఇంకా పెండింగ్ ఉన్న మంత్రాలయం, పెద్దకడబూరు, కొసిగి, కృష్ణగిరి మండలాల ఎంపిడిఓ లు సర్వేలో గత కొన్ని రోజులుగా ఎటువంటి పురోగతి సాధించలేదని , ఈరోజు సాయంత్రం నాటికి పురోగతి సాధించకుంటే సంబంధిత ఎంపీడీవోలకు, ఎంఈఓ లకు షోకాజ్ నోటీస్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని ఇంచార్జ్ కలెక్టర్ పేర్కొన్నారు. బడి బయట ఉన్న 36,047 మంది విద్యార్థులను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్లో ఇంఛార్జి హౌసింగ్ పిడి సిద్ధలింగ మూర్తి, పంచాయతీరాజ్ ఎస్ ఈ సుబ్రహ్మణ్యం, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 51116/- అందచేత....





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 1.భూపాలపల్లి మంజూరు నగర్లో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి-జ్యోతి లోకకల్యాణం కోసం నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో తమ వంతు విరళంగా రూ.51116/-లను అందించిన గణపురం(ము) ఖంఅూ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి .జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత జాగృతి జిల్లా అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డి తమ వంతు విరాళంగా 50,000/- లను అందించినారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులమీదుగా ఆలయ కమిటీ సభ్యుల కి అందించారు. దైవ కార్యంలో అందరూ బాగస్వామ్యులు కావాలని, ఈ నెల 5,6,7,8 తేదీలలో ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ జిల్లా ఆఫీసులో కరపత్రాల రిలీజ్...

### -కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపు..

భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 1: భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ భూపాలపల్లి జిల్లా ఆఫీసులో కరపత్రాలను రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ కరపత్రాల పంపిణీ ప్రజలలో గ్రూప్ మీటింగులు ప్రచారము కార్యక్రమాలు చేపట్టాలని ఈనెల ఏడో తారీఖున అన్ని మండల కేంద్రాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూనిత్యావసర సరుకుల ధరలు ఆకాశంలో... ఉద్యోగాలేక నిరుద్యోగులు ఎదురుచూపులు.. ఉపాధి పథకానికి కేటాయింపులు కుదించడంతో । కూలీల బ్రతుకులు ఆగమాగం... మహిళల బ్రతుకులు ఛిద్రం... కుల, మత ఘర్షణలు తాండవిస్తున్నది. దేశంలో బిజెపి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైంది. ఒక వైపు పేరలపై భారాలు వేస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేసన్తా మరోవైపు కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలను రాయితీ ఇస్తున్నది. రాష్ట్రాల హక్కులను హరిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను × వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి 7 వరకు సిపిఐ(ఎం) నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తిచేస్తున్నాం. మోడీజీ! ప్రజల ధరల కన్నీళ్లు కనపడ్తలేవా?దేశంలో రోజురోజుకీ నిత్యావసర సరుకుల ధరలు హద్దూ అదుపు లేకుండా పెరుగుతున్నాయి. బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. పప్పులు సరకులు కొండెక్కాయి. కూరగాయలు, నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. దేశంలో.... కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. వీరిపై పన్నుల భారం పెంచి మరింత దారిద్ర్యంలోకి వెడుతున్నారు. నిత్యావసర సరుకుల ధరలు 2014లో ఉన్న ధరలను పరిశీలిస్తే నేడు 50శాతం నుండి 200శాతం వరకు సరుకుల ధరలు పెరిగాయి. కూరగాయల ధరలు ఈ నెలలోనే 37శాతం వరకు పెరిగాయి. పప్పులు 45 శాతం పెరిగాయి. బియ్యం ధర కేజి రు.60లకు చేరింది. గ్యాస్ ధరలు నేడు రు. 1200కు చేరింది. పాల ధరలు పెరిగాయి. ఇదే అదునుగా వ్యాపారస్తులు కృత్రిమ కొరతను సృష్టించి ధరలు మరింత పెంచేశారు. ధరలు అదుపు చేయాల్సిన ప్రభుత్వం వారి కొమ్ము కాస్తున్నది. నిత్యావసర సరుకులపై 12-18శాతం పన్నులు వేయడంతో అనివార్యంగా ధరలు పెరుగుతున్నాయి. దీనికి తోడు విద్య, వైద్యం కోసం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడంతో ప్రజలు అప్పులు చేస్తూ వడ్డీ కోరల్లో చిక్కుకుంటున్నారు. పన్నులు తగ్గించడం ద్వారా ! ధరలు తగ్గుతాయని సిపిఐఎం, వామపక్షాలు ఆందోళనలు చేస్తున్నాయి.ప్రజల కొనుగోలుశక్తి దెబ్బతినే విధంగా ఉపాధి, ఆదాయం తగ్గింది. కరోనా తరువాత నేటికీ తిరిగి ఉపాధి అవకాశాలు మెరుగుపడలేదు. పట్టణాలలో వ్యాపారాలు, హోటళ్ళలో పనిచేసేవారు నిరుద్యోగులుగా మారారు. గ్రామీణ ప్రాంతంలో నేడు కొద్దో గొప్పో ఉపాధి దొరుకుతుందంటే “ అది వామపక్షాల కృషితో వచ్చిన ఉపాధి హామీపథకం వల్లనే, ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు పన్నుతోంది నేటి బిజెపి ప్రభుత్వం. కనీస జీవనాధారంగా ఉన్న ఉపాధిహామీ పథకానికి కేటాయింపులు తగ్గించారు. 2021-22లో రూ.98,468 కోట్లు, 2022-23లో రూ.39,400 కోట్లు, 23-24లో రూ.60,000కోట్లకు తగ్గించారు. గ్రామీణ ప్రాంతాలలో 40శాతం ప్రజలు పౌష్టికాహారలోపంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధిహామి పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. 57 శాతం మహిళలు, 67శాతం పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారని మానవవనరుల అభివృద్ధి సూచిక పేర్కొన్నది. పేదరికంలో ప్రపంచంలోని 121 దేశాలలో మన దేశం 107వ ర్యాంకులో ంది. 2016 నుండి మనదేశ ర్యాంకు పడిపోతూనే వున్నది. ఇప్పటికే




19శాతం గ్రామాల్లో మరుగుదొడ్ల సౌకర్యం లేదు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలెక్కడ?మన దేశంలో యువత 65శాతం వరకు వున్నారు. వీరిలో గణనీయమైన సంఖ్యలో ఉపాధి, ఉ ద్యోగం కరువై నిరుద్యోగులుగా తిరుగుతున్నారు. డిగ్రీలు, పిజీలు చదివిన వారు కూడా కూలి పనులకు వెళుతున్నారు. 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని మోడీ హామీనిచ్చారు. కానీ ఆచరణలో వున్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. ఈ కాలంలో దాదాపు ఒక కోటి 50 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్షలాదిగా ఖాళీలున్నాయి.

వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదు. దళిత, గిరిజన జ్యాక్లాగ్ పోస్టులు నింపడం లేదు. సైన్యంలో రిక్రూట్మెంట్ కొరకు యువత ఎదురుచూస్తున్న తరుణంలో అగ్నిపర్ పేరుతో కాంట్రాక్ట్ ఉద్యోగాలను నింపాలని చూసింది. దీన్ని యువత పెద్దఎత్తున వ్యతిరేకించి, ఆందోళనలు చేసింది. అయినా మోడీ ప్రభుత్వం అమలు చేసింది. నేడు దేశంలో నిరుద్యోగం 10శాతం వరకు వున్నదని లెక్కలు చెపుతున్నాయి. ప్రయివేటు కంపెనీలలో నిర్ధాక్షిణ్యంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. దీంతో పాటు మోదీ సర్కార్ లేబర్ కోడ్ లు తెచ్చి కార్పొరేట్లకు రక్షణ కల్పిస్తున్నది. యువతే దేశానికి దిక్సూచి అని ప్రగల్భాలు పలుకుతున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి. ఈ కార్యక్రమంలోవెలిశెట్టి రాజయ్య శేఖర్ రవికుమార్, కోమల, స్వర్ణలత,మహేందరు, రమేషు, రవి, మల్లేష్, చౌదర్ రాజయ్య, గాట్ల రజిత,శారద ,రోజా,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ (లోడ్ రిలీఫ్) పేరుతో కరెంట్ కోతలతో ఎండుతున్న పంటలు..

### మండుతున్న ఎండలు ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై నాగ శేషు

జిల్లా సమయపాలన లేకుండా కరెంటు కోతలు ఆపై దోమల వాతలు విష జ్వరాలతో అల్లాడుతున్న రైతులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు చిన్న పిల్లలుఒకవైపు వర్షాలు లేక ఎండలు మండుతుంటే మరోవైపు సమయపాలన లేకుండా కరెంటు కోతలతో రైతుల నడ్డి విరుస్తున్నారు రైతులకు నాణ్యమైన పగలు 9 గంటల కరెంటు అందిస్తామని గొప్పలు చెప్పుకోవడమే కానీ కనీసం మూడు గంటలు



కూడా ఇవ్వలేకపోతున్నారంటే వారి చేతకానితనానికి నిదర్శనం ఈ రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలంలోనే కరెంటు సక్రమంగా అందించ లేకుంటే వచ్చే ఎండాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించుకోవాలి అవగాహన లేని వ్యక్తులకు ఒక్క ఛాన్స్ పేరుతోఅవకాశం ఇస్తే రాష్ట్రంలో 85% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే ఇబ్బందులకు గురవుతున్నారు అన్నది అక్షర సత్యం రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలు పగలంతా కష్టపడి రాత్రులు ఇల్లు చేరుకొని నిద్రకు ఉపక్రమిస్తారు మరి అలాంటిది రాత్రులే సమయపాలన లేకుండా కరెంట్ కట్ చేస్తే పేదల జీవితాలు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ గుడిసెలలో నిద్రిస్తే వారికి తెలుస్తుంది బలిసినోడు ఇన్వేటర్ తో సోలార్ తో కాలం వెళ్ళదీస్తే లేనోడు కరెంటు నమ్ముకుని ఉంటాడు సక్రమంగా కరెంట్ అందించాలని అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాం ఇకనైనా అధికారులు నాయకులు తమ తప్పిదాలను తెలుసుకొని విద్యుత్ సక్రమంగా సరఫరా చేయాలని అలాకాకుండా ఎల్ ఆర్ (లోడ్ రిలీఫ్ )పేరుతో కాలయాపన చేస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్ స్టేషన్లను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు యూత్ ప్రెసిడెంట్ పరమేష్ ,భరత్ ,పార్థసారథి ,శ్రీనాథ్ , సాయి,తదితరలు పాల్గొన్నారు..

## 2023-2024 ఎంబిబిఎస్ వైద్య విద్యార్థులకు తరగతులు ప్రారంభండాక్టర్.డా.వెంకటరంగా రెడ్డి

,కర్నూలు సూపరింటెండెంట్కందనవోలు,కర్నూలు హాస్పిటల్ :కర్నూలు వైద్య కళాశాల న్యూ లెక్చరర్ గ్యాలరీ న్యూ బ్యాచ్ 2023-2024 ఎంబిబిఎస్ విద్యార్థులకు డాక్టర్ పి.సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడిఎల్ డిఎంఈ మరియు ప్రిన్సిపాల్,ఓరియంటేషన్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కర్నూలు సూపరింటెండెంట్ డాక్టర్.డా.వెంకటరంగా రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు వారి పాత్రలు మరియు బాధ్యతల గురించి తెలియచేశారు. డా.సాయిసుధీర్,డాక్టర్ చిట్టి నర్సమ్మ, డాక్టర్ రేణుక,వైస్ ప్రిన్సిపాల్స్ కెఎంసి,ఇండియన్ మెడికల్ గ్రాడ్యుయేట్ మరియు సిబిఎంఇ పాఠ్యాంశాల విజన్ మరియు మిషన్ గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఫౌండేషన్ కోర్సుల గురించి డాక్టర్ సింథియా,డాక్టర్ ఉమామహేశ్వరి ప్రసంగించారు. అన్ని విభాగాల హెచ్ఓడీలు తమ ఫ్యాకల్టీని ఫ్రెషర్లకు పరిచయం చేసి వారి సందేశాలను ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డీఎంఈ,ప్రిన్సిపాల్,డా.సుధాకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.వి.వెంకట రంగా రెడ్డి,ఆర్ ఈ హెచ్ సూపరింటెండెంట్, డా.పృథ్వి వెంకటేష్, మరియు కెఎంసి వైస్ ప్రిన్సిపాల్, డా.సాయి సుధీర్,డా.రేణుక దేవి,నూతన వైద్య విద్యార్థులు,తదితరులు, పాల్గొన్నారు.






EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190